గోలకొండ పత్రిక

౧౦౩౨౬౧

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును.

REGISTERED No N 45 హైదరాబాదు—దక్కన్. REGISTERED No M. 2185

సంపుటము ౨ } ప్రభవ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౫ శనివారము. (౪ జూన్ ౧౯౨౭) { సంచిక ౯.

హరిదాసు.

అయ్యా! దండములండీ, దండాలెడుతాను నేనెవరినయినది తమరికి తెలుసునా? నాపేరు హరిదాసు, నా తండ్రిపేరు హరిదాసు మా తాతగూడా హరిదాసులే! ముత్తాత ముత్తాత ఎవరనుకొంటిరి? వారు గూడా హరిదాసులే! వారిముత్తాత (To the power of ten) ఎవరనుకొంటిరి? వారుగూడా హరిదాసులే. ఈ మూలముత్తాతనే మాకు మూల హరిదాసు పురుషుడు. ఆనాటినుండి మాయింటికే మీసాలు లేవు. ఎందుకనుకొన్నారు? హరిదాసు అయినందుకు హరిదాసులకు మీసాలుండవా ఏమిటి? మీసాలుంటే పురుషత్వముంటుందిగాని అలాగా? మంచిది! మీ హరిదాసు లాదమగు మీసాలులేని పురుషత్వ విహీనులా? ఏమయ్యా, అట్లా అంటావు? పురుషత్వము లేకపోతే నేనెట్లు గల్గితిని! మాతాత ముత్తాత లెట్లు బుట్టిరి? భాగ్యనగరము శ్రీమాన్ ఆసఫ్ జాహి, రాజా, రాజా, వాలజాహు శ్రీభూపాల బహద్దూర్ అయినదనుకొంటిరా? శ్రీ భూమృతి విజాత కేళీ తెలిసిందా! చెప్పేది వాగాలను విని చెప్పు, అడుగు పౌరుషము నరునికి కూడను కాని పౌరుషమున మాపు మీసాలను మా మూల హరిదాసు గొరిగించేశాడు. ఎప్పుడే హరిదాసయ్యాడు ఇంకొంచెము, అయితే ఆయన మీసాలుంచుకొనిన రోజులలో ఎవరు? ఆహా! అప్పుడా! ఆయన రుద్రుడు రుద్రుడంటే? ముక్కుమీద కోపము వహించేవాడు! ఆయన తండ్రి ఎవరు? ఆయనగూడా రుద్రుడే. ఆయనతాత? రుద్రుడే. అదిగ్రక్కని ముత్తాత? రుద్రుడే. ఆముత్తాత రుద్రుని (To the Power of 100) గూడా రుద్రుడే తెలిసిందా? ఈ రుద్రుడు మూలరుద్రునకు ఈ మూలరుద్రుడు పాపయ్య అయ్యాడు నాయనా పాపయ్య అగుటకు పూర్వము? మాంసము, కల్లు సారాయి, మొదలు నాగలివి లేనా, ఇవన్నీ తింటూఉండేవాడు కాని ఈయన తండ్రి ఎవరు? కాస్త ఎల్లాగో ని చెప్పనా! ఊ! ఊ! ఊ! తెలిసింది! ఆయన తండ్రి మాంసభక్షకుడే వాడయ్యా, ఆయన తాత? సూద్రుడు, ముత్తాత? ఊ ఊ ఊ కిల్లి కిల్లి బిల్లి (To the Power 0/1 ఎవరను కొన్నావు? ఏమిరా? బిల్లుల మూలపురుషుడు ఆయనగారి పేరు? ఎందరు కొండరా! లోకయే ఈ లోకకి మూలపురుషుడెవరు! కొండముచ్చు? భళి! సెబాస్ ఇప్పుడు నేనెట్లు గల్గితి తెలిసిందా! ఆరోతి మంచిది! చూడు లోకకె నాగరికము అని ఆకాలమునుండి నాటకలలో యున్నది లోకగలది ఎగిత పెద్దల పైయు మర్కటపు చేష్టలే కాని [illegible] కాని లోకరేని కిరువనయితివి కాని భక్తిలో భేదమేమి ఉన్నదో తెలుసునా? ఉంది ఉంది. ఆంజనేయునికి లోక ఎంతపెద్దదో అంతలావు భేదముండి అప్పుడు యుక్తులేవు, రంచనలేదు, పశువులు మనుష్యులవలె చూచిన దానిని వరించడము లేదు. కట్టినదానిని పట్టుటలేదు, ఇట్టి జాతినే వరించెడిది. ఇప్పుడో! వరుడు పిట్టను ఎదిరించును జాతిమత భేదములు లేక తనపాటును పడను చెప్పిన ఎదిరించును, మాధకతి లేదు విద్యాగము లేదు కేవలము హరిదాసు కాని ప్రియులోకార్థ హరిదాసు, ఇంకొక పనిలేని చెప్పుతాను అయ్యో! అయ్యా, నేను చెప్పుతాను అని జ్ఞప్తికొంది లోకపోయినందుకు ఎడబాటాయెను. గీక్కొంటూ మళ్లీ ఉండు ఉండు కొన్ని పదాలు ఎట్టులో చెప్పుతా! జ్ఞాపకం వచ్చిందిలే ఇక భాగాలను చెప్పుతాగాని నాకు భయం వేస్తున్నది ఏమాటేమో పత్రికలో వేసేలోకట ఒకకాలము ఎంచితే గోలకొండ పత్రిక యజమాని గారితో కనె ఏమయినా నాకు తగులునో ఏమో అని చాలా భయము వేస్తుంది. ఖర్మము! చెప్పేదానికి నాకూ భయమే! వినేదానికి నీకు ప్రాప్తము లేక మించిపోయె నాదేమి! ఏమిలేదూ! మళ్లా రా ఇంకొకసారి చెప్పుతానులే అప్పుడు ఆబాబులు రాడు తీసుకొనిపో

(ఒక హరిదాసు)

ప్రభాకరుడు

(కథకుడు)

౧

అవి అసహాయోద్యమ ముచ్ఛ్రస్థితియందున్న రోజులు. గుంటూరు పురమున నాంధ్రయోధులు అధికారవర్గమునకు భయకంపితుల జేయుచుండిరి. కొందఱు మద్యపాన నిషేధముగూర్చి పాటుపడుచుండిరి. కొందఱు ప్రభుత్వమునకు పన్నులొసంగ గూడదని ప్రచారము సలుపుచుండిరి. కొందఱు ఖద్దరుమూటలు భుజములపైనిడి ఇల్లిల్లు తిరిగి జాతీయగీతములు పాడుచు వానిని నమ్ముచుండిరి. న్యాయవాదులు తమవృత్తి మానుకొనిరి. గ్రామాధికారులు పదవులకు రాజీనామాలు పెట్టిరి. బడిపిల్లకాయలు ప్రభుత్వపాఠశాలలు వీడి జాతీయపాఠశాలలయందు విజ్ఞానమార్జింప జొచ్చిరి. సంఘ సంస్కారప్రియులు అస్పృశ్యత హిందూజాతికి కళంకమని తీవ్రప్రచారము చేయుచుండిరి. "అందరు మానవులే; భారతీయులందరు సోదరులే" అనుధ్వనులు యెటుచూచిన మిన్నుముట్టుచుండెను.

ప్రభాకరుడప్పుడు కాలేజియందు బి. ఎ. తరగతియందు విద్యాభ్యాసము నొనర్చుచుండెను. అతడు హిందూదేశ చరిత్ర, అర్థశాస్త్రము, [illegible] శాస్త్రములుగ తీసుకొనియుండెను. అతని అదృష్టమువలన తగిన ప్రొఫెసరు దొరకెను. [illegible] ప్రొఫెసరుగారు విద్యార్థులకు ఈస్టిండియాకంపెని [illegible] చేసినమోసములు, బ్రిటిష్ ప్రభుత్వమువారి రాజనీతి, వారు భారతదేశ పరిశ్రమల నిర్మూలించుటకు పూనినవిధానము, ప్రస్తుత మవలంబింపబడిన వాణిజ్యపద్ధతులు మొదలగునవి భారతీయదృష్టితో బోధించువాడు. దానిచేతనే ప్రభాకరుని హృదయమున దేశభక్తి ప్రజ్వరిల్లెను. మాతృదేశదాస్యమును కనుగొనెను. ప్రతిసంవత్సరము కోట్లకొలది ధనముపోవుచున్నదను విషయము అతని హృదయమున నాటుకొనెను.

ఒకనాడు రాత్రి తొమ్మిదిగంటలవేళ తనగదియందు పరుండి భారతదేశ ఆర్థిక చరిత్ర పఠియించుచుండెను. విషయమునంతయు గ్రహించినపిదప ప్రస్తుత దుస్థితిజూచుట అతని కసంభవమయ్యెను. వెంటనే తానుధరించియుండిన విదేశివస్త్రములు చింపి తన ఆగ్రహము కొంతవఱకు చల్లార్చుకొనెను. గాంధీశిష్యుడయి భారతమాతసేవ జేయుటకు సిద్ధమనస్కుడయ్యెను.

రాత్రి ఈ రీతి చింతతో గడపి ఉదయము ఖద్దరుభాండాగారమునకు బోయి యావత్తు వస్త్రములు ఖరీదుచేసెను. అవిధరించి కాలేజీకి వెళ్లగా ఆంగ్లోఇండియను అగు కళాశాల ప్రధానోపాధ్యాయుడు ఉగ్రుడై గాంధీ టోపీధరించి రాగూడదని శాసించెను. అందుచే ప్రభాకరుడు కళాశాలకు స్వస్తి చెప్పి కాంగ్రెసు సంఘమునందు చేరెను. అతని యుత్సాహము, కార్యదీక్షత, దేశభక్తి, కష్టసహనము జూచి కార్యనిర్వాహకులు మద్యపాన నిషేధ ప్రచారక సంఘ కార్యదర్శిగా నెన్నుకొనిరి.

ప్రభాకరుని తలిదండ్రుల [illegible] నచ్చలేదు. తనయుడు [illegible] పాలయ్యెనని వారు చింతించుచుండిరి. [illegible]

తరంగము పవిత్ర సదాచారములన్నియు కాలప్రవాహమున లీనమగునని వారు కలనైన దలంచియుండలేదు. కొడుకు రాజద్రోహియయ్యెనని వగచి అతని అభిప్రాయములు మరల్చుటకై చేయదగిన ప్రయత్నములన్నియు జేసి విసుగుజెందిరి. పాపము! వృద్ధులగువారింతకన్న నేమి చేయగల్గుదురు? తుదకు చేసారి యేమి చేయుటకు లేక లోలోన కుందుచు కాలముగడుపుచుండిరి.

కాంగ్రెసువంక చేరిన పిదప ప్రభాకరుని యుత్సాహము పూర్వముకన్న అతిశయించెను. అతని దేశస్వాతంత్ర్యాపేక్ష దప్ప ఇతర కోర్కెలు లేకుండెను. ఎల్లప్పుడదే మార్గముల నన్వేషించువాడు. తనమిత్రులతో ఇదే విషయమును చర్చించువాడు. అంతకు పూర్వము కీర్తికాయులయిన దేశీయ నాయకుల జీవితములు తదేక దృష్టితో పఠించువాడు. అమెరికా స్వాతంత్ర్య చరిత్ర, ఐర్లెండు సిన్‌ఫిన్ ఉద్యమము, ఫ్రెంచి స్వాతంత్ర్య సంరంభము గూర్చిన యుత్కృష్ట గ్రంథములను తీరిక సమయములలో జదువువాడు. ఇందు గల విషయములు సమగ్రముగ తెలిసికొనిన పిదప భారతదేశము స్వాతంత్ర్యము బొందుటకు అహింసాత్మక అసహాయోద్యమమే శరణ్యమని దృఢనిశ్చయము చేసికొనెను. ఇంతవఱకీ విషయము జాతీయ సభయందామోదింపబడి యుండెను. కాని ప్రభాకరుడు తానే విషయము నమ్మనిది ఆచరించువాడు కాడు. కనుకనే తాను స్వయముగా పఠించి తెలిసికొనెను.

ఈ రీతి నిశ్చయమునకువచ్చి కాంగ్రెసు కార్యనిర్వాహకులు తనకు విధించిన కార్యము గూర్చి చింతించ దొడగెను. [illegible] మద్యపాన నిషేధము గూర్చి యెట్టి ప్రయత్నములు జేయబడినవో కొన్ని రోజులు శ్రమజేసి కనుగొనెను. పమ్మట కొందఱు స్వచ్ఛందభటుల తీసికొని కల్లుకొట్లవద్దకి సాయంత్రపువేళ పోయి జాతీయ గీతములు, మద్యపాన నిరసనము గూర్చి స్వయముగ రచియించిన పాటలు, చదువుచు ప్రచారము చేయదొడగెను. కల్లుసారాయి నమ్మువారు ఇతనిని దూషించువారు. త్రాగుబోతులొకప్పుడు మధుమత్తుచే కొట్టువారు. అయినను ప్రభాకరుడు అహింసాదీక్ష బూనియుండెను. "మైకమునందున్న నా సోదరుడే కొట్టెను. అతడు తెలివితో నున్న తన తప్పుతానె తెలిసికొనియుండెడివాడు. అతని దూషణలే నాకాశీర్వచనములు. పరమేశ్వర! నా సోదరులకు జ్ఞానోదయము కలిగింపుము." అని అనుచుండువాడు. దూషించిన వారి మిక్కిలి ప్రేమించువాడు.

ఇట్లొకమాసము గడచెను. ప్రభాకరుడు దీక్షతో పనిచేయుచుండుట జూచి దుకాణదారులు, త్రాగుబోతులు, ఆశ్చర్యపడసాగిరి. దూషణ దండనలచే అతడు ప్రచారము మానుకొనునని తలంచియుండిరి; కాని వారి నిశ్చయము కొనసాగలేదు. ఎట్టకేలకు వారు ప్రభుత్వాధికారులకు నివేదించుటకై నిశ్చయించుకొనిరి.

[illegible] ప్రకారము ప్రభాకరుడు తన జనమండలితో కల్లుగడికి నాలుగుగంటలకు చేరెను. ఆ రోజు [illegible] యగుటచే అంగడి స్త్రీ పురుషులు బాల బాలికలచే నిండియుండెను. దుకాణము [illegible] ఉండెను.

అయినను ఆ జనము కదిలిపోవలేదు. పండుగల సందర్భమున కల్లుసారాయి బాగా త్రాగుట మన వారి కలవాటు కదా!

ప్రభాకరుడీ దృశ్యమును జూచి చింతాక్రాంతుడయ్యెను. తోడి సోదరుల అజ్ఞానము గూర్చి కొంత తడవు చింతించెను. నేను సహాయకారిమయి యున్న ఈ సమూహము నుండి కొందఱికైనను జ్ఞానోదయము కలిగించి తన జన్మము కృతార్థత జేసికొనవలయునని తలంచి వారిని సంబోధించి యీ విధముగ యుపన్యసింపసాగెను.

సోదర సోదరీమణులారా!

మిమ్ముల జూచిన వ్యాకులము నిండియున్నది. ఇట్టి పవిత్రదినమున మీరు మధువునే అమృతముగా నమ్మి, స్వర్గసౌఖ్యము కలిగించునని తలంచి, మితిమీరి గ్రోలుచున్నారు. ఇది మీయిల్లు గుల్లగొట్టి [illegible] హా! పరమాత్ముడిచ్చిన బుద్ధిజ్ఞానము లెటుపోయెను. ఆ సురాపాన సముద్రములో కలిసిపోయెనా? నూటికి [illegible] త్రాగుబోతుల పిల్లలు [illegible] చున్నారు. త్రాగుబోతుల బిడ్డలు సకాలమున కాకయే ముసలులుగ పుట్టిన పిల్లలలో నూటికి [illegible] త్రాగుబోతుల పిల్లలు. త్రాగుబోతు విద్యార్థులలో నూటికి ౭౦ మంది పరీక్షలయందు [illegible] చున్నారు. దినదినమున వ్యభిచారము హెచ్చుచున్నది. ఆత్మహత్యలు, దోపిడీలు వీనివలని ఫలితములు. సంసారులు నష్టులై యుండుట మనము గాంచుటలేదా? కనుక ఒక నిమిషము నా పలుకు లాలకించుడు. నేటినుండి సురాపానము ముట్టమని ప్రతిజ్ఞ గైకొనుడు. ఈ [illegible] ప్రబలుటకు విదేశ ప్రభుత్వము తోడ్పడుచున్నది. వారికి ఆదాయముపై లక్ష్యముగాని, ప్రజల హితమై లేదు. కనుక సోదర సోదరీమణులారా! నేడు [illegible] సన్మార్గులు గండు. భారతమాతముఖము చూపుడు. దేశ స్వాతంత్ర్యమునకై కృషి సలుపుడు. పరమేశ్వరుడు మీకు తప్పక తోడ్పడును.

ఈరీతి ప్రతినిత్యము ఉపన్యాసము లియ్యదొడగెను. ఎందఱో తమగాఢ నిద్రనుండి మేల్కొని మత్తుగ్రోలుట మానుకొనిరి. అప్పుడప్పుడు జరుగుచున్న వేలంపాటలు [illegible] ప్రభాకరుడు తీవ్ర ప్రచారము చేసెను. అందుచే సమీప గ్రామముల కంట్రాక్టు తీసుకొను వారు లేకుండిరి. దీనికి గుంటూరు పురసార విక్రయదారుల అప్పులు తోడ్పడెను. ఒకనాడు ప్రభాకరుడీరీతి ప్రచారము సలుపుచుండ పోలీసువారు అరెస్టు చేసిరి. రెండవ విచారణ జరిగెను. రాజద్రోహ నేరము మోపబడెను. అందుకుగాను అయిదు సంవత్సరముల కఠిన శిక్ష విధింపబడెను.

ప్రభాకరుడు జైలున కంపబడెను. కొన్నిదినములు జైలుకట్టుబాటులు చక్కగ లేనందున ఆహార నిరశన వ్రతము బూనెను. ఒకమాసము గడచిన పిదప అతని మరియొక జైలునకు మార్చిరి. అచట కొన్నాళ్లకు జ్వరపీడితుడయ్యెను. కొన్ని నెలల పిదప క్షయవ్యాధి ప్రారంభించెను. ఇన్నికష్టములు సంభవించినను ధైర్యము విడలేదు. జైలు అధికారులు క్షమాపణగోరి విడుదల [illegible] సలహా నిచ్చిరి. కాని అతడు దేశమాత [illegible] ప్రాణములు పోయినను ఇట్టి అవమానమున కొప్పుకొనని ఖండితముగ జవాబిచ్చెను.

ప్రభాకరుని అదృష్టలో ఏకొంచెమును సహాయ్యము కానరాదు. ఆదుదినము వారింటోర్లు కడుపుచునే యుండిరి. ప్రభుత్వమువారు వారిని అరెస్టు గావించుచునే యుండిరి. బందిఖానాలన్నియు ఆంధ్ర ఖైదీలచే నిండిపోయెను ప్రభుత్వమువారు క్రొత్త వానిని నిర్మించిరి ఈరీతి కొంతకాల మట్లే పోవుచుండెను.

ప్రభాకరుని ఆరోగ్యము చెడుచునే యుండెను. డాక్టరిది కుదురదని నిష్కర్షగా జెప్పిరి. అందుచే నొకనాటి ప్రభాతమున ప్రభాకరుని జెయిలునుండి విడుదలజేసిరి. జనులు యింటికి జేర్చిరి. వ్యాధులకు తల్లిదండ్రులు సేవచేయ నలవిగాకుండెను. ఒకదిన మిత్రులు తగిన సహాయము చేసిరి కాని రోగము కుదురదయ్యెను. దినదినము హెచ్చుచునే యుండెను. తుదకొకనాటి సంధ్యాసమయమున ప్రభాకరుడు మరణించెను. ఈ దుఃఖము సహింపజాలక వృద్ధ జననీజనకులు ఆత్మహత్య గావించుకొనిరి. ప్రభాకరా! నవు ధన్యుడవు! నీవు మాతృదేశ ఋణము దీర్చుకొంటివి కదా!

సూర్యకాంతి వ్యాధులు

(సి. నరసింహశాస్త్రిగారు)

ప్రాణముగల చరాచర ములకన్నిటికిని ప్రధానముగు ఆహారము సూర్యకాంతివలననే కలుగుచున్నది. వ్యాపకోశ వ్యాధులకు సూర్యకాంతియే గొల్ల శ్రేష్ఠమైన ఔషధమని చరిత్రలు నిర్ధారించెను. ఇటీవల సంశోధనలు చేయుటవలనను కూడ యీవ్యాధి కుదురుటకు సూర్యకాంతియే ప్రధానము గాని, వాయువులు, పుష్టికరస్థితి, వైరాగ్యము, మున్నగునవి ప్రధానము కావని సిద్ధాంత మయినది. సూర్యకాంతి లభించునా? దాని వల్ల నుపయోగించుటకు అవకాశము కలదా! అనునవియే ముఖ్యవిషయములు. సూర్యుని ప్రకాశమువలనను, వేడియందును గలుగు లాభము నార్జింప సహస్రాబ్దములనుండి సంకల్పించి సాధించుచునే యున్నారు. సూర్యతేజమునందుగల బహువర్ణములు కనబడుచున్న కాంతికిరణముల లోనే యున్నది కాని కనబడని కిరణములలో లేదు. సూర్యుని వేడిమి చైతన్యమును కలిగించుచు సూర్యునికాంతి మనకగుపడునట్లు చేయును. సూర్యకాంతియందు క్రిమి సంహారక శక్తి కలదని పరిశోధనల వలన తెలిసినది గాని అంతకంటె ముఖ్యమైనది గాదు. సూర్యకాంతియందుగల ఆరోగ్యప్రదాయక శక్తియే ప్రధానము. సూర్యకాంతి శరీరముపై వ్యాపించినప్పుడు చర్మము అతిశయమును ప్రత్యేకముగా అవసరము చేసుకొనును. అందువలన రక్తమునందలి ఉష్ణము హెచ్చుకాదు, శరీరమంతయు వేడి యెక్కును. సూర్యకాంతియందుగల రసాయన శక్తియే ముఖ్యమైనది. సూర్యకాంతిని శరీరముపై ప్రసరింపజేయుటవలన అప్పుడు సౌర్యప్రదీప్త ఎముకల యందలి రసాయనముల హెచ్చుట చాల మార్పు కలుగును. ఆకారణమువలన బిడ్డలకు వచ్చు (రికెట్సు) కాయ్యాదివ్యాధులు అనుభవ్యాప్తి సూర్యకాంతి, హానిచేయును. వచ్చు నప్పుడు కొన్నిసమయములలో వ్యాపకోశ వ్యాధి బిడ్డలు కాయ్యాదివ్యాధి యున్నగునవి. సూర్యకాంతి తగులక పోవుటవలనను, చీకటిగదులలో నివసించుట వలనను, కలుగుచున్నవి. సూర్యకాంతి యందుగల మహా మహిమను శ్రద్ధతో ప్రపంచము వారందరును గ్రహింప గలుగుదురు.

పుస్తక పరీక్షణ

౨౦ కేట్ల ఆంధ్రవీరులు (గ్రంథకర్తలు శ్రీశేషాద్రి రమణకవులు (ప్రకాశకులు వేంకటరామ్ అండ్ కో బెజవాడ వెల రూ॥ ౧-౦-౦)

ఈ గ్రంథమందు పదునుకు ఆంధ్ర వీరుల చరిత్రలును నాలుగు పటములు కూడ కలవు. క్రీ. పూ. ౨౦౦ సంవత్సరములనుండి క్రీ. శ. ౧౬౦౦ వరకును అప్పుడప్పుడు హిందూదేశ చరిత్రను జేసిన ఆంధ్ర మహావీరుల జీవిత సంగ్రహము లిందుగలవు. పలనాటి చరిత్రలు చిన్నలు పాడునట్లు కీర్తింపబడిన బ్రహ్మనాయుడు, కృష్ణదేవ రాయలు, అక్కన్న మాదన్నలు, వీరి చరిత్రము లుండుటయే కాక, అనేకులు సాధారణముగా వినని గౌతమీపుత్రశాతకర్ణి, కులోత్తుంగచోడ, బాలచంద్రుడు, మొదలగువారి చరిత్రలు సహితమందు సంగ్రహించి యున్నవి. చాణక్యుడు ఆంధ్ర బ్రాహ్మణుడని యొరుకలు విశ్వసించుచున్నారని అనుబంధముగ గ్రంథకర్తలు వ్రాసియున్నారు. దీని యాధారమునందే వీరి చరిత్ర మందు వ్రాసిరి. మరియు ఇది విమర్శన యోగ్యము. బాలచంద్ర చరిత్రయందు పూర్వ మాంధ్రులు పరస్పర వైరమత్సరంచే స్వాతంత్ర్యము పోగొట్టుకొన్న విషయమును ప్రతాపరుద్ర, రామరాయ చరిత్రములు జెప్పిన, గురువర్ణుల దండయాత్ర లంద నాంధ్ర సామ్రాజ్యము గొడవని విద్యానగర సామ్రాజ్యము అను గ్రంథకర్తల వాక్యములు కడుంగడు చిక్కనుగా చెప్పుచు ఈ దండు సామ్రాజ్యము చెడిపోయినది. వ్యవసాయమునకు నాంధ్రులు శాత్రవులకు సాధనము. ఆంధ్రులు నానాటికి క్షీణించిరి.

ఈ గ్రంథమును ప్రతియాంధ్ర విద్యార్థి చదువ వలసినది.

వి జ్ఞ ప్తి

బహిరంగము

నేను శ్రీ యుత జనసంఘ స్థాపకులకు (గద్వాల) నామనం॥ వైశాఖమాసమందు నవ అధ్యక్షునిగా యెన్నుకొనబడితిని. ఇదివరకు గలిగిన స్వల్పజ్ఞానానుభవముతో భాషా ప్రబోధకరములగు కార్యముల నేను ప్రయత్నించితిని. గ్రంథాలయ వృద్ధి పరచవలెనని శ్రీ నిజాం రాష్ట్రాంధ్ర జనకేంద్ర సంఘ కార్యదర్శిగారి విమర్శనము వలన పాఠకులకు విదితమయ్యెయున్నది. వారిచ్చిన కార్యభారములవలన విరామము చిక్కక నా భాద్యతలుగల పదవికి ప్రస్తావాను సం॥ వైశాఖ శు ౧ తేదీన రాజీనామా ఇచ్చినాను. నా పదవిలో సమస్త కార్యములలో సహాయ్యపడిన నన్ను వాత్సల్యముతో చూచిన పురజనులకు నేనెంతయు కృతజ్ఞుడను. ప్రస్తుతము శ్రీ వెల్దుర్తి రామసింగ్ గారు, వెల్లుట్ల నరసింహశాస్త్రి పటేలుగారు, వంభారావు రెడ్డిగారు, అధ్యక్ష ఉపాధ్యక్షులు, కార్యదర్శిగారు వరుసగా యెన్నుకొనబడిరి. పూర్వ మువలె వి. ఓ. ఒడిరా, వంతుప్రాయము, సంఘము వినయము కలిగి దయయుంచవలసినదిగా కోరుచున్నాను.

ఇట్లు
విధేయుడ
సి. నరసింహశాస్త్రి.

నవ్వులగని

ఇది మా హాస్యవల్లరీ గ్రంథమాల యొక్క ప్రథమ పుష్పము బ్రహ్మశ్రీ **చిలకమర్తి లక్ష్మీనరసింహం** గారిచె రచింపబడినది. పొట్ట పగులు నట్లు నవ్వు పుట్టించు అనేక హాస్యముల గల యమూల్య గ్రంథరాజము. ఎల్లప్పుడు ప్రతియాంధ్రుడు దగ్గర నుంచుకొనవలసిన యుత్తమ స్నేహితుని వంటి యీ గ్రంథము వెల —

మా గ్రంథమాల చందాదారులకు పోస్టేజి గాక రు ౧-౦-౦ ఇతరులకు పోస్టేజి గాక రు —-౬-౦ మా గ్రంథమాలకు చందాదారులు కాగోరు వారు రూ॥ ౧ ప్రవేశ రుసుమును పంపవలెను. సంవత్సరమునకు ౪ గ్రంథములు వెలువడును. ప్రతి గ్రంథమును చందాదారులకు వై. పి. రేటుకు పంపుచుందుము.

మేనేజరు
హాస్యవల్లరీ గ్రంథమాల
రాజమండ్రి.

గవర్నమెంటు వారిచే రిజిష్టరు చేయబడినది.

కామినియా నూనె.

ఉష్ణప్రదేశములకు అనువైన వాసనద్రవ్యము శిరోవేదనను పోగొట్టును, జుట్టును పెంపొందించును, వాటి అభివృద్ధిని, నొసలకు చల్లదనము కలుగజేయును. తలనొప్పిని, మెదడు నరములను పోగొట్టును. వాసన గంగువా నీర సీగ్ర మహిమను మామూలుగ నిచ్చును.

దీనియందు మనోహరమైన సువాసనగలదు ఉపయోగించిన తరువాత పదిమంది ఉత్సాహమును, చల్లదనమును సంపాదించుకొనును.

హెచ్చరిక — కామినియా నూనె ప్రతి పట్టణమందును, గ్రామమందును, ప్రతి నాగరికతగల దుకాణములో దొరకును. దీని చిక్కని రకమును ఇతర వస్తువు "శ్రేష్ఠమైనది" అని వర్తకులు అమ్ముదురు. మీరెల్లప్పుడు ఎప్పటికిని కామినియా నూనె తప్పక యడిగి కొనుటకు జాగ్రత్త వహించుకొనుడు.

సోల్ ఏజంట్లు —
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెని
౨౮౫ జుమ్మామసీదు మార్కెట్టు,
బొంబాయి.

లోకల్ ఏజంట్లు —
పుర్షోత్తమదాస్ రణఛోడదాస్,
షాహ్ బజారు
హైదరాబాదు.

వార్తలు

మహారాష్ట్ర సాహిత్య పరిషత్తు
పునహా

ఈ పరిషత్తు పునహానగరమున గత [illegible] మే తారీఖులలో జయప్రదముగా జరిగినది. విఖ్యాత మహారాష్ట్ర సాహితీధురంధరులగు కృష్ణకోల్హాట్కరుగారు అధ్యక్షత వహించిరి. హైదరాబాదునుండి కొందరు పెద్దలు వెళ్లి పాల్గొనియున్నారు. రెండవదినమున పరిషత్తువారు నిజాంరాష్ట్రములోన రాగూడదని నిషేధింపబడిన కొన్ని మహారాష్ట్ర పత్రికల అంక్షలను తొలగించుటకును, నిజాంరాష్ట్రములో మహారాష్ట్రము మాతృభాషగలవారికి మహారాష్ట్రభాష మూలముననే విద్యను గరపించుటకు నిజాము ప్రభుత్వమువారిని ప్రార్థించుచు తీర్మానించిరి.

రెండవతీర్మానమున మహారాష్ట్ర విశ్వవిద్యాలయ మొకటి సత్వరముగ స్థాపింపబడవలయునని బొంబాయి ప్రభుత్వమువారిని, దేశీయరాజులను, మహారాష్ట్ర దేశీయులను పరిషత్తువారు కోరినారు

శారీరికాభివర్ధక మహాసభ

పునహానగరమున గత [illegible] మే తారీఖున మహా[illegible] జరిగిన [illegible] సభయందు [illegible] నియమముల నిర్బంధించుటకు తీర్మానింపబడి [illegible] శరీరవిద్యను నేర్పుటకై యొక కేంద్ర పాఠశాల స్థాపించుటకును ఈవిషయమైన గ్రంథములను సంగ్రహించుటకును, ప్రతిసంవత్సరము జిల్లాలలోను గ్రామములలోను బల్యప్రదర్శనపరీక్షలు ఏర్పరుచుటకును, పాఠశాలలలో శారీరకవిద్య నిర్బంధముగా చేయుట [illegible] తీర్మానింపబడెను

నాగపుర సత్యాగ్రహము

మహాత్మా భగవాన్‌దాసుగారు [illegible] సహించి యున్నారు. సత్యాగ్రహమునకై కత్తులను [illegible] తీయరాదు. [illegible] సత్యాగ్రహుల యాలోచనలు జరుగుచునే యున్నవి. అధికారిగారి విచారణ జరుగుచున్నది.

భారతదేశ వ్యాపారము

ఈ సంవత్సరము ఏప్రిల్ నెలయందు భారతదేశముయొక్క ఎగుమతులు, దిగుమతులు తగ్గినట్లు తెలియుచున్నది. [illegible] కొంతవఱకు తగ్గినది. ఎగుమతులయందు [illegible] అతలుకు తగ్గినవి.

కార్మికులు: కాంగ్రెసు

[illegible] కార్మికుల సభజరిగి [illegible] దేశము [illegible] [illegible] అధ్యక్షులగు శ్రీ శ్రీనివాసయ్యంగారు [illegible] చేయుటకై [illegible] ప్రభుత్వము [illegible]

[illegible]

కళావంతుల సంస్కరణ సభలు

దక్కను మానవ సమితి పక్షమున సికిం[illegible] [illegible] సాయంత్రం [illegible] ఘంటలకు కింగ్సువే హాలునందు శ్రీయుత [illegible] రాజేంద్ర నాయుడు బి.ఎ.బి.ఎల్. వకీలు దేశాయిగారి అధ్యక్షతమున రావుబహదూర్ వెంకటరెడ్డిగారు అదిపూడి సోమనాథరావుగారు, రామచంద్రరావుగారు హైదరాబాదు వకీలు దర్శి చెంచయ్యగారు, దండు వెంకయ్య గుప్తగారు మొదలగు ప్రముఖ ప్రేక్షకులతో సభ ప్రారంభమయ్యెను

కళావంతుల సంస్కరణమును గూర్చి యిట్టి మహాసభలు యీ నిజాము రాష్ట్రమున జరుగుట ప్రథమమై యున్నది. ఆంధ్రరాష్ట్ర సాంఘిక నాయకులగు, శ్రీయుతులు గుడిసేన సుబ్బయ్య, కొస్నూరి ఈశ్వరుడు గార్లయొక్క ఆగమనము మిగుల సంతోషకరము. అధ్యక్షుని ప్రారంభోపన్యాసమున పిమ్మట మానవసేవా సమితి గౌరవ కార్యదర్శి గారైన బ్రహ్మశ్రీ [illegible] పంతులుగారు సభకు సమితి ఉద్దేశము నివేదించిరి. తరువాత గుంటూరు కళావంతుల విద్యా సంఘమునకు అధ్యక్షులును, స్వసాంఘిక నాయకులును నగు శ్రీయుత గుడిసేన సుబ్బయ్యగారు, వ్యభిచారమే జీవనముగాగల యిట్టిజాతి పవిత్రవంతమైన భారతదేశమందుండుట దేశకళంకమనియు, యీ వేశ్యాస్త్రీలు పూర్వము బుద్ధదేవుని శిష్యురాండ్రుగానున్న స్త్రీలు బౌద్ధమతాంతరము బోధించుచుండి [illegible] దేవాలయములందు దేవునికి దాసీలుగా నుంచబడి, రానురాను పతిత గోత్రులై యీ దేశమునకు కారణభూతులైరనియు, వీరి గోత్రములు యిప్పటికిని [illegible] మొదలగు నితరజాతులవారికి చెందినవనియు, వీరియుత్పత్తికి [illegible] పంతులుగారును, సర్ ఆర్. వెంకటరత్నం నాయుడుగారును, మిగుల ప్రోత్సాహమునిచ్చిరనియు, యీ జాతివారు సంతాన విహీనులై పెంపుడువారిని యితరజాతి సంతానమును, [illegible] వ్యభిచార [illegible] బలియగుటచేత, వ్యాధిగ్రస్తులైనారనియు, ప్రాచ్య పండితులగు కొందరు మూర్ఖులు, యీజాతివారు, భార్యలు గానిచిన వారికిని, బ్రహ్మచారులకును [illegible] యుండిరనియు, మిగుల శోచనీయమనియు, దేవాలయములందున వివాహాది శుభకార్యములందును వీరిచే నలంకరించుట వ్యభిచారమును గౌరవించుటయనియు "యత్ర నార్యస్తు పూజ్యంతే" అనునట్లు ప్రతిదేశస్త్రీని గూడ తనతల్లి సోదరులవలె జూచుట న్యాయమనియు, ద్రౌపతి, సీత మొదలగు భారత స్త్రీలను మానభంగ మొనర్చిన వారలు [illegible] స్త్రీ సోదరీలను అవమానించినట్లే దేశకళంకమనియు, వేశ్యలను దేశములచే ఆగౌరవ పరుపక గౌరవించినచో అన్యసంతతి స్త్రీ సంతానము వ్యాపించినచో దేశక్షీణతకు పాపమగునియు, యీజాతి నుద్ధరించుటకు, యీజాతి పురుషులకు విద్యనేర్పించుట ముఖ్యావసరమనియు, వీరి వృత్తిగత మేళములను [illegible] ప్రోత్సహింపరాదనియు [illegible] బోధించిరి.

[illegible]

శ్రీయుత [illegible] నాయుడుగారు, మానవసేవా సమితి తరఫున [illegible]

నవీనము [illegible] యొక జాతిదేశీయమగుట దేశమున [illegible] ముక్తి నొందుట స్త్రీ [illegible] తోటి [illegible] యితర జాతులవారు యీజాతిలో [illegible] యిప్పుడు స్వజాతీయులే గడచుచు మిగుల శోచనీయమనియు ఆయితే యితరజాతులవారు యీజాతిలో [illegible] మిగుల శోచనీయమనియు [illegible] సౌందర్య [illegible] నానాజాతులలో నొకజాతి హీనస్థితియందుండుట దేశ సౌభాగ్యమునకు కళంకమనియు యీజాత్యున్నతి ముఖ్యావసరమనియు [illegible] నిరూపించిరి

తరువాత శ్రీయుత యస్. [illegible] రావుగారు నిజాము రాష్ట్రమున ఆరంభమగుచున్న యీ సంస్కరణకు నేను మాత్రము నేర్పిన కొంత సంస్కరణ మార్గములలో నున్నానియు యీసంఘము [illegible] సత్యాగ్రహ [illegible] రా. రా. శ్రీ. [illegible] పంతులుగారు వ్రాసిన రాధమ్మ చరిత్ర [illegible] మరియు యీజాతి [illegible] దేవాలయములందు నృత్యము ప్రజలబుద్ధి [illegible] దేవునిబుద్ధిని గూడ [illegible] మాటలు యిట్టి సంభోగ్యములు [illegible] యుండెను [illegible] మిక్కిలి [illegible] స్త్రీలలో పతివ్రతలుగా [illegible] తమ వ్యక్తిత్వ పవిత్రత అవశ్యమనియు యీజాత్యున్నత్యమే దేశౌన్నత్యమనియు నుడివిరి

పిదప హైదరాబాదు వకీలుగారైన శ్రీయుత రామచంద్రరావుగారు హిందీలో యీజాతివారి దుర్దశను గూర్చియు జాత్యున్నత్యమును గూర్చియు యిరువురు ఉపన్యసించిరి. తరువాత ఆంధ్రదేశ కళావంతుల సంస్కరణ సంఘ కార్యదర్శి గారైన శ్రీయుత కొస్నూరి ఈశ్వరుడుగారు యీ యుద్యమమునకు పిదప ఆంధ్రదేశమున నూతన సంచలనము గలిగినది. నియొక కళావంతులు మర్యాదగల జీవితము గడుపుచు [illegible] మన్ననయియు ఆంధ్రదేశమున [illegible] సంస్కరణకు [illegible] ప్రచారమును గూర్చియు విపులముగా బోధించిరి

కడపట అధ్యక్షులవారు సంఘ సంస్కరణకు ముఖ్య ఆటంకము మతమనియు కళావంతుల యిప్పటి అభివృద్ధి దేవాలయ [illegible] అటంకము గలుగునని తలంపు పాటించవలసినది గాదనియు యీజాతి వ్యభిచారము దూష్యము గాదని తలంచుట శోచనీయమనియు ప్రచారముచే వీరిని నుద్ధరించుట ముఖ్యావసరమనియు ఉపసంహారోపన్యాసముతో సభాపతి అందరికి సేవాసమితి తరపున కార్యదర్శియగు [illegible] నరసింహము పంతులుగారి వందనార్పణ కృతజ్ఞతలతో మహాసభ జయప్రదముగా ముగిసెను.

అకారణ దండనము

[illegible] గ్రామములో యిద్దరు పనివాండ్రు అన్నదమ్ములుండిరి. వారిద్దరు కష్టముచేసి జీవనోపాధి గడుపుచుండిరి. [illegible] మేస్త్రీ [illegible] అది తమ్ముని దగ్గర నుంచినట్లు [illegible] [illegible] దుర్బలపరచి [illegible] కేసు జరుగును. (ఒకవిలేఖరి)

గోలకొండ పత్రిక
ప్రభవనామ సంవత్సర జ్యేష్ఠ శు॥ ౫
శనివారము

వివాహమహోత్సవము

నేడు గద్వాల ప్రభువగు శ్రీమతి నర సత్యమ్మ దేవమ్మగారి వివాహ మహోత్సవము జరుగును. తెలియున గారు కీ. శే. మహా రాజా సీతారామ భూపాలరావు బహద్దరు గారి జ్యేష్ఠ పుత్రిక. మహారాజా గారికి ముగ్గురు పుత్రికలు గలరు. వారిలో జ్యేష్ఠ పుత్రి కను ఆంధ్రభాషా పోషకులగు ... రావు బహద్దరు వారి సంస్థానాధీశులు ... వారి జ్యేష్ఠ పుత్రుండగు రాజా ... రావు బహద్దరు గారికిచ్చి వివాహము చేయుచున్నారు.

కీ. శే. గద్వాల మహారాజా గారు ఆంధ్ర భాషకు చేసిన సహాయము అనల్పమైన దనే. రాజాగారు లేని యీ స్థానము మొదటిలో ఆంధ్రకవులకు పోషణస్థానముగ నుండెను. ఆంధ్ర భోజుడను నామము వీరికి సార్థకమగు చున్నది. వీరు పండితులకు కల్ప వృక్షమువలె నుండిరి. హైదరాబాదులోని రెడ్డి బోర్డింగునకు రాజాగారు యిచ్చిన వేల రూపాయల విరాళము శాశ్వతముగ నిలుచును. జీవితకాలమున ... వారి ధర్మ పత్నియగు ప్రస్తుత రాణీగారు ... చేసిన ... నిర్వహించుచున్నారు. ... కోర్టు ఆఫ్ వార్డ్సు వారికి ... వేల ధనమివ్వవలయునని వ్రాసియున్నారు. త్వరలో రాణీగారి స్వాస్థ్యము ... నమ్ముచున్నాము. శ్రీ రాణీగారి ధన సహాయము వలనే రెడ్డి బోర్డింగు ... వృద్ధి పొందుటకు తావు కలిగినది. కనుక ... విద్యాసభాభివృద్ధి ... గట్టిపూనిక ... సంఖ్య ... నిశ్చయము. ఇంతియేకాక మహా రాణీగారు మా పత్రికకు ముఖ్యపోషకులలో నొకరు. ఇట్టి ... నూతనమొక్కయు, పోషకత్వము ... హితులచే, ... మా పత్రికా పత్రిక నెంతయో గర్వపడు చున్నది.

గోలకొండ సంస్థానాధీశులు పూర్వకాలమునుండియు ఆంధ్ర భాషాభివృద్ధికి ... మహాయోగ్యులు, స్వయముగ కవీశ్వరులై పెక్కు యుద్ధ గ్రంథములను రచించి యున్నారు. శ్రీ రాజా మల్లారెడ్డిగారి ... ఆంధ్ర దేశీయులకు ... వీరి కవిత్వనైపుణ్యము, అనర్గళ ధారాశుద్ధి, ... మహాకవుల ... రాజా ... బహద్దరు గారు పెద్ద సాహిత్యాభిమానులు. ఈ భావ ... గ్రంథములు ... కొన్ని ముద్రితములైనవి. వీరు ఆంధ్ర సాహిత్యోద్ధరణము చేయుచున్న కృషి చిరస్మరణీయము ... చక్రవర్తి చరిత్ర ... మొదలగు అమూల్యగ్రంథములు ముద్రింపించి ఆంధ్రులకుచితముగ దయచేయుచున్నారు. ఇంతియేకాక వేలకొలది ధనము వెచ్చించి ఆంధ్ర రాజన్యుల ... రెడ్డిరాజు ... నిరూపించు గ్రంథము సిద్ధము చేయించుచున్నారు. రెడ్డిబోర్డింగునకు వీరు చేయుచున్న సహాయము మరవదగినది కాదు. స్థాపన కాలమున ... వేల రూపాయలు విరాళమొసంగి యున్నారు. ఇరువది వేల ఉన్న తెలుగు గ్రంథములు అల్మారాలతో సహా రెడ్డి గ్రంథాలయమునకు ... చేసి యున్నారు. ఇదేవిధముగ బోర్డింగు అభివృద్ధి పరచుటకై ముందు ... మా పత్రికకు ... చేసినట్టియు, చేయుచున్నట్టియు, సహాయమునకు మేము ... కృతజ్ఞులము.

వనపర్తి విద్యాభిమానులు ... సోమేశ్వరరావుగారు ... లేక ... జనరల్ ... కృతజ్ఞులము. ... ప్రజాసంరక్షణము ... ఆంధ్ర భాషాపోషణచేయుదని నమ్ముచున్నాము. ... సౌఖ్యవంతులగుదురు గాక! ... వర్ధిల్లుదురు గాక!

నిజాం రాష్ట్ర సంఘ సంస్థాపనోత్సవ సభ

ఆహ్వాన సంఘాధ్యక్షులు పంపిన లేఖ వేరొకచో ప్రకటింపబడినది. ఏర్పాటులన్నియు చురుకుగా జరుగుచున్నవనియు, ఇతర స్థలములనుండి వచ్చువారికి భోజనాది సదుపాయములు చేయబడుచున్నవనియు తెలియుచున్నది. మన రాష్ట్రమున ప్రజాజీవనము మందగించి, సాధారణ విద్యావిషయిక సభలుగూడ జిల్లాలలో జరుగకుండ ఆపబడుచున్న ఈ కాలమున మహారాష్ట్ర సోదరులు ఈ మహాసభను హైదరాబాదునందు జరుపబూనుట ఎంతయు ప్రశంసార్హము. ఆంధ్రులలోని విద్యాధికులకు ఆహ్వాన పత్రికలంపబడియున్నవి. అందనివారి కొరకు గాను ఆహ్వానలేఖ పత్రికాముఖమున వెలువరింపబడినది. ఆంధ్ర సోదరులును, సోదరీమణులు తప్పకవచ్చి ఈ సభలో పాల్గొనవలసిన వారు. ... ఇంతటి గొప్పసభ తెలుగు జిల్లాలలో జరుగుటకు ఎంతకాలము పట్టునో ప్రస్తుత పరిస్థితులలో నిర్ణయించుట అసాధ్యము.

అస్వస్థులుగా నెన్నుకొనబడిన శ్రీమతి సరళాదేవి బి. ఏ. గారు విఖ్యాతయగు వంగనారీమణి. ఆంధ్ర నారీమణులామెను దర్శించుట చాల ఉత్తమము. ఆంధ్ర గ్రంథాలయ సంఘమువారందరును ఈ మహాసభకు ఎక్కువమంది ప్రతినిధులు వచ్చునటుల కృషిచేయుట ధర్మము. అధమము ... ఆంధ్ర ప్రతినిధులు రారా?

భారత కార్యాలయ నూతన భవనము

ఇంతవరకు లండను నగరమున ఈ కార్యాలయమునకు వైటుహాలుగలదు. కానియీ ... ప్రభువులకు సంతుష్టికరముగ లేదు ... నూతన భవనము నిర్మించుటకై పూనుకొనుచున్నారు. దీనికి ... లక్షల రూపాయలు వ్యయమగునని అంచనా వేయబడినది. ఇంక ... కొన్నికోట్లు వెచ్చించి డిల్లీనగర సమీపమున నూతన కార్యాలయము గట్టియుండె ... ఆదాయవ్యయ పట్టికయందు తగిన ... ధనము లేనప్పుడు ఇట్టి కార్యములకు ... వ్యయము ... ఈ పెద్ద మొత్తము భవననిర్మాణమునకై వెచ్చించుటకు బదులు, ... పల్లెలను ... వైద్యశాలలను ... ప్రజాహిత కార్యములు నూతనముగా నెలకొల్పినచో, ...

హైస్కూలు లీవింగు సర్టిఫికెట్ పరీక్షా ఫలితములు

౧౩౩౬ ఫ (౧౯౨౭)

మొత్తము పరీక్షలో చేరినవారు (౩౬౧)

కృతార్థులయినవారు (౨౯౮)

ఉస్మానియా ఇంటర్మీడియేట్ కాలేజ ఔరంగాబాదు

కూర్చున్నవారు ౨౧, కృతార్థులు ౧౬,

౩ మూ. తృ; ౪ రెం. తృ; ౫ మూ. తృ; ౬ మూ. తృ; ౭ రెం. తృ; ౯ మూ. తృ; ౧౦ మూ. తృ; ౧౧ మూ. తృ; ౧౨ రెం. తృ; ౧౩ రెం. తృ; ౧౪ రెం. తృ; ౧౫ రెం. తృ; ౧౬ మూ. తృ; ౧౮ మూ. తృ; ౧౯ మూ. తృ; ౨౧ మూ. తృ;

చాదరఘాటు హైస్కూలు

కూర్చున్నవారు ౬౭, కృతార్థులు ౬౧,

౨౨ మూ. తృ; ౨౩ మూ. తృ; ౨౫ రెం. తృ; ౨౯ రెం. తృ; ౩౦ రెం. తృ; ౩౧ రెం. తృ; ౩౨ రెం. తృ; ౩౩ మూ. తృ; ౩౪ మూ; ౩౫ మూ. తృ; ౩౬ మూ. తృ. ౩౮ మూ. తృ; ౩౭ రెం. తృ; ౩౯ రెం. తృ; ౪౦ మూ. తృ; ౪౧ రెం. తృ; ౪౨ రెం. తృ; ౪౩ మూ. తృ; ౪౪ మూ. తృ; ౪౫ మూ. తృ; ౪౭ మూ. తృ; ౫౦ మూ. తృ; ౫౨ మూ. తృ; ౫౩ మూ. తృ; ౫౪ మూ. తృ; ౫౫ రెం. తృ; ౫౭ రెం. తృ; ౬౦ రెం. తృ; ౬౧ రెం. తృ; ౬౨ రెం. తృ; ౬౩ మూ. తృ; ౬౪ రెం. తృ; ౬౫ మూ. తృ; ౬౬ రెం. తృ; ౬౮ రెం. తృ; ౭౦ రెం. తృ; ౭౨ రెం. తృ; ౭౨ మూ. తృ; ౭౩ రెం. తృ; ౭౪ మూ. తృ; ౭౫ మూ. తృ; ౭౬ మూ. తృ; ౭౭ రెం. తృ; ౭౮ మూ. తృ; ౭౯ రెం. తృ; ౮౦ మూ. తృ; ౮౨ మూ. తృ; ౮౩ రెం. తృ; ౮౪ రెం. తృ; ౮౫ మూ. తృ; [గోల్డ్ స్మిత్ - బర్] ౮౬ రెం. తృ; ౮౮ రెం. తృ; ౮౯ రెం. తృ; ౯౦ రెం. తృ; ౯౨ మూ. తృ; ౯౩ రెం. తృ; ౯౪ రెం. తృ; ౯౫ రెం. తృ; ౯౬ మూ. తృ

సిటీ కాలేజ్ హైస్కూలు

కూర్చున్నవారు ౬౧, కృతార్థులు ౫౪,

౯౭ రెం. తృ; ౯౯ రెం. తృ; ౧౦౦ రెం. తృ; ౧౦౧ మూ. తృ; ౧౦౨ మూ. తృ; ౧౦౩ రెం. తృ; ౧౦౪ మూ. తృ; ౧౦౫ మూ. తృ; ౧౦౬ మూ. తృ; ౧౦౭ రెం. తృ; ౧౦౮ రెం. తృ; ౧౦౯ మూ. తృ; ౧౧౦ రెం. తృ; ౧౧౨ రెం. తృ; ౧౧౩ రెం. తృ; ౧౧౯ మూ. తృ; ౧౨౦ మూ. తృ; ౧౨౧ మూ. తృ; [illegible]

[illegible] హైస్కూలు

కూర్చున్నవారు ౧౬, కృతార్థులు ౧౧,

౧౯౩ మూ. తృ; ౧౯౫ రెం. తృ; ౧౯౬ మూ. తృ; ౧౯౯ మూ. తృ; ౨౦౦ మూ. తృ; ౨౦౧ మూ. తృ; ౨౦౩ రెం. తృ; ౨౦౪ మూ. తృ; ౨౦౫ మూ. తృ; ౨౦౬ మూ. తృ

స్త్రీ కళాశాల నాంపల్లి

కూర్చున్నవారు ౫, కృతార్థురాండ్రు ౪,

౨౦౯ రెం. ౨౧౦ రెం; ౨౧౧ మూ. ౨౧౨ మూ.

అల్ సెయింట్సు ఇన్స్టిట్యూషన్

కూర్చున్నవారు ౨౬, కృతార్థులు ౯,

౨౧౫ మూ. ౨౧౬ మూ. ౨౧౭ మూ. ౨౧౯ రెం. ౨౨౧ మూ. ౨౨౩ మూ. ౨౨౪ మూ. ౨౩౦ రెం.

ఇస్లామియా హైస్కూలు, సికింద్రాబాదు

కూ. ౪౩, కృ ౩౬,

౨౪౪ రెం. ౨౪౬ మూ. ౨౪౭ రెం. ౨౪౯ మూ. ౨౫౦ రెం. ౨౫౧ మూ. ౨౫౨ రెం. ౨౫౩ మూ. ౨౫౪ మూ. ౨౫౫ రెం. ౨౫౬ మూ. ౨౫౮ రెం. ౨౫౭ మూ. ౨౫౯ మూ. ౨౬౦ మూ. ౨౬౨ రెం. ౨౬౩ మూ. ౨౬౬ మూ. ౨౬౮ మూ. ౨౭౦ రెం. ౨౮౦ రెం. ౧౨౩ మూ. తృ; ౧౨౪ రెం. తృ; ౧౨౫ మూ. తృ; ౧౨౬ రెం. తృ; ౧౨౮ రెం. తృ; ౧౨౯ రెం. తృ; ౧౨౭ మూ. తృ; ౧౩౦ రెం. తృ; ౧౩౧ మూ. తృ; ౧౩౨ రెం. తృ; ౧౩౩ రెం. తృ; ౧౩౪ మూ. తృ; ౧౩౬ రెం. తృ; ౧౩౭ మూ. తృ; ౧౩౮ మూ. తృ; ౧౪౦ మూ. తృ; ౧౪౧ మూ. తృ; ౧౪౨ మూ. తృ; ౧౪౩ రెం. తృ; ౧౪౫ రెం. తృ; ౧౪౭ రెం. తృ; ౧౪౮ మూ. తృ; ౧౫౦ మూ. తృ; ౧౫౧ రెం. తృ; ౧౫౩ మూ. తృ; ౧౫౫ మూ. తృ; ౧౫౭ రెం. తృ; ౧౫౮ రెం. తృ; ౧౬౦ రెం. తృ; ౧౬౧ రెం. తృ; ౧౬౨ మూ. తృ; ౧౬౩ రెం. తృ; ౧౬౫ రెం. తృ; ౧౬౬ మూ. తృ; ౧౬౮ రెం. తృ; ౧౬౯ రెం. తృ.

గుల్బర్గా హైస్కూలు

కూర్చున్నవారు ౧౪, కృతార్థులు ౧౨.

౧౭౧ మూ తృ; ౧౭౨ మూ తృ; ౧౭౩ మూ తృ; ౧౭౪ మూ తృ; ౧౭౫ రెం తృ; ౧౭౬ మూ తృ; ౧౭౮ మూ తృ; ౧౭౯ రెం తృ; ౧౮౦ మూ తృ; ౧౮౧ [illegible] తృ; ౧౮౨ మూ తృ

మదర్సై ఆలియా

కూర్చున్నవారు ౧౦, కృతార్థులు ౯,

౧౮౩ మూ తృ; ౧౮౪ రెం తృ; ౧౮౫ మూ తృ; ౧౮౬ మూ తృ; ౧౮౭ రెం తృ; ౧౮౯ మూ తృ; ౧౯౦ రెం తృ; ౨౮౨ రెం, ౨౮౩ మూ, ౨౮౪ మూ, ౨౮౬ రెం, ౨౮౭ మూ, ౨౮౮ మూ, ౨౯౦ మూ, ౨౯౧ మూ, ౨౯౩ మూ, ౨౯౪ రెం, ౨౯౫ రెం, ౨౯౭ మూ, ౨౯౯ మూ

మదర్సై [illegible]

౬ గురు కూ. ౪ గురు కృ.

౨౯౬ మూ, ౨౯౭ మూ, ౨౯౮ మూ, ౨౯౯ రెం.

మెథడిస్టు బాయిస్ హైస్కూలు

౮ గురు కూ. ౪ గురు కృ.

౨౯౯ రెం, ౩౦౦ రెం, ౩౦౧ రెం, ౩౦౪ మూ.

వెస్లీ హైస్కూలు సికింద్రాబాదు

౨౧ గురు కూ. ౧౬ గురు కృ.

౩౦౫ మూ. ౩౦౬ మూ, ౩౦౭ రెం, ౩౦౯ రెం. ౩౧౧ రెం, ౩౧౨ మూ. ౩౧౩ మూ, ౩౧౪ రెం, ౩౧౫ మూ, ౩౧౬ మూ, ౩౧౭ మూ, ౩౧౯ రెం. ౩౨౦ మూ, ౩౨౧ మూ, ౩౨౨ రెం. ౩౨౩ మూ. ౩౨౪ మూ. ౩౨౫ మూ,

సెంటు జార్జెస్సు హైస్కూలు

౧౨ గురు కూ. ౪ గురు కృ.

౩౨౭ మూ. ౩౩౧ రెం, ౩౩౩ మూ. ౩౩౬ రెం.

ప్రైవేటు విద్యార్థులు

౪౪ గురు కూ. ౧౬ గురు కృ.

౩౪౦ మూ, ౩౪౩ మూ, ౩౪౫ మూ, ౩౪౦ మూ, ౩౫౧ మూ, ౩౫౨ మూ, ౩౫౭ మూ, ౩౬౦ మూ, ౩౬౧ మూ, ౩౬౨ మూ, ౩౬౩ మూ, ౩౬౪ మూ, ౩౬౬ మూ, ౩౬౮ మూ, ౩౭౦ మూ, [illegible] మూ.

ఉపాధ్యాయులు

౫ గురు కూ. ౨ గురు కృ.

౩౭౫ మూ, ౩౭౬ మూ.

కాగితపు పరిశ్రమ

నిజాం రాష్ట్రమున నానా పరిశ్రమల కవకాశము లుండినను వృద్ధికి నవసర ప్రోత్సాహము గానము. [illegible] హైదరాబాదు నగరమున పత్రికలు ఎన్నిటినో [illegible] కాగితముల ఆవశ్యకము హెచ్చినది. [illegible] ప్రభుత్వము వారు అటవీశాఖవారివలన కాగిత పరిశ్రమకు వలయు సాధనములు సమకూర్చుటకు ప్రయత్నించుచున్నారు. ఇది యుక్తమైనదే అయినను [illegible] కాగితములను [illegible] స్థాపించవలెను. [illegible] ప్రయత్నములు జరుగుచున్నవి. [illegible] స్థాపించబడునని నమ్ముచున్నాము.

[illegible] తరపున ప్రదేశములు ఎన్నుకొనబడినవి. [illegible] దూరమున నున్న [illegible] పల్లి [illegible] స్థలము. [illegible] గ్రామము [illegible] పరిశ్రమకు [illegible] అనుకూలమని చెప్పినారు.

రెండవ ప్రదేశము [illegible]. ఇది [illegible] సమీపమున. [illegible] ఇచట [illegible] లభించునని నమ్ముచున్నారు.

మూడవ ప్రదేశము [illegible] కాదు.

[illegible] ప్రదేశములలో [illegible] కాగితము [illegible] సంపాదించవలసియున్నది. [illegible] కాగితము [illegible] ఉపయోగించబడునని [illegible]

రాష్ట్రీయ వార్తలు

సంపూర్ణ రామాయణ హరికథ

ఉస్మానుగంజు వర్తక సంఘమువారి సహాయమువలన టీటీకోట కృష్ణమాచార్యులగారు వైశాఖ ౨౫ నుండి మొదలు పదకొండురోజులు హరికథా కాలక్షేపము గావించిరి. ఆ తెనుగు బీదలకు అన్నదానము జరిగినది.

భువనగిరి గ్రంథాలయము

(స్వకీయ విలేఖరి)

నిజాం రాష్ట్రమున నేటికి ౧౧౦ ఆంధ్ర గ్రంథాలయములు స్థాపించబడినవని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయమువారి రజతోత్సవ సంచికలో తెలుపబడిన విషయమును జూచిన ఆంధ్రమహాజనము ఇంతత్వరలోనే అక్షరజ్ఞానమును సంపాదించునని సంతసించితిని. కాని నియమింపబడిన గ్రంథాలయములలో నూటికి అయిదు పదింటను గాలికి పెట్టిన దీపములవలె గ్రంథాలయమునే పేరుమాత్రా లేకుండ సంపాదించుచున్నది. ప్రస్తుతము భువనగిరి గ్రంథాలయము కూడ అట్టి సంఖ్యలో చేరునేమో అని భీతికలుగక తప్పదు. గత పదిమాసములనుండి ఇది సరిగా పనిచేయుట లేదు. దీనికి కొన్ని కారణములు గలవు ౧ స్థాపించిన కార్యదర్శిగారు సర్కారీ ఉద్యోగస్థులగుటచే వారికి తరచుగా బదిలీ కావలసి వచ్చుట ముఖ్యమైనది. ౨ గ్రామస్థుల అశ్రద్ధ. ఈ గ్రంథాలయము స్థాపింపబడిన ఆరు మాసములవరకు పూర్తిగా తెరువబడలేదు. వైశాఖమాసమున పూర్తిగా ఆగిపోయినది. జనులందరు తమ ఇండ్లను సుందరముగా నలంకరించి ఆ మాసములు గొలిచిరి. కాని సాక్షాత్ సరస్వతీ దేవిని ఇంతవరకు నిద్రావస్థనుండి తప్పింపక పోవుటకు కారణము ఏమియును కానరాదు. ఇప్పుడైనా గ్రంథాలయ కార్యనిర్వాహక సభ్యులు ఒక సభచేసి నూతన స్థానికులను జేర్చి గ్రంథాలయమును సక్రమ పద్ధతిలో నడుపుదురని నమ్ముచున్నాను. ఇందుకు గ్రామాధికారులు మరి అక్కడి ప్రముఖులు, తగు సహాయమొసగి ఆంధ్రమాతను సేవించెదరుగాక!

శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసమ్మగారికి
[illegible]పురి వర్తక సంఘ సభ్యులర్పించు

సన్మాన పత్రము

శ్రీమాతా!

ఆంధ్రయువతులను ప్రగతియందు దేశారాధన చేయుటకై అన్నివర్గముల వారిని విశ్వసించి బుద్ధితో శాస్త్రాధారము చేతను లౌకికాధారములచేతను ప్రబోధము చేయుచున్న తమకు సుస్వాగతము!

రాజకీయోద్యోగము వదులుకొనియు నిరంతరము పత్రికల మూలమున తమ యద్వితీయ పాండిత్యముతో ప్రసోదర, సోదరీ మణులకు ప్రసాదించుచున్న యుద్గ్రంథములను రచియించి దేశసేవ, భాషాసేవ జేయుచున్న తమకు శుభము

విద్యాసంపదకు వినుతికెక్కియున్న నిజాంరాష్ట్రమున అభ్యుదయ ముఖ్యముగా స్త్రీలలో విజ్ఞానము వ్యాపింపజేయుచు, స్త్రీ నాయక శిరోమణులై వెలసినవారికి స్వీకరముగా ప్రేమయునకై విచ్చేసి, తమ దివ్య సందేశముచే మా పురవాసుల ధన్యులనుగా జేసిన తమకు కృతజ్ఞతలు. ఈశ్వరుడు తమకు సకల భోగభాగ్యములతోబాటు, సర్వదా ఆయురారోగ్యములనిచ్చుగాక!

సభ్యుల [illegible]

నల్లగొండ

౧౦

[స్వకీయ విలేఖరి]

శ్రీమతి చాట్రాతి లక్ష్మీనరసమ్మాంబగారి రాగమనము

౨౧ వతేదీ రాగలరని తెలిసియు, కొన్ని అనానుకూలముల వలన శ్రీమతి లక్ష్మీనరసమ్మాంబగారు ఇచ్చటికి ౨౨ వ తేదీ విచ్చేసిరి. మరుసటిదినము శ్రీ శ్రీ దోమలపల్లి రామకిషన్ రావుగారి సౌధ పశ్చిమ భాగమున ఒక సభ సమావేశమైనది. సుమారు ఏబదిమంది స్త్రీలు సభకు విచ్చేసిరి. శ్రీమతి చిట్టిపల్లి నర్సింహారావుగారి సతి అధ్యక్షురాలిగ నెన్నుకొనబడిరి. నల్లగొండయందు స్త్రీసమావేశము నూత్న విషయమగుటచే సభ క్రమముగా జరుగుటకు వీలులేదయ్యెను. శ్రీమతి షణ్ముఖి లక్ష్మీబాయమ్మగారు [నీలగిరి పత్రికాధిపతిగారి సతీమణి] స్వాగత పత్రము జదివి సభికురాండ్రకు పంచిపెట్టిరి. పిదప శ్రీమతి రామలక్ష్మమ్మగారు [ఉపాధ్యాయిని] తాము వ్రాసితెచ్చిన స్త్రీవిద్యను గురించిన వ్యాసమును జదివిరి. ఈమెగారు తమ వ్యాసమందు ,, నేర్పించినచో స్త్రీలు నేర్వజాలనివిద్యగాని, కళగానిలేదని '' చెప్పుచు సుశిక్షితురాలగు తల్లికి జనించిన బిడ్డలే దేశోద్ధరణకు, ధర్మోద్ధరణకు తగియుందురని చెప్పిరి. అంతట ముఖ్యోపన్యాసకురాలుగానున్న లక్ష్మీనరసమ్మాంబగారు స్త్రీవిద్యను గురించి, రెండు గంటలవరకు నుపన్యసించిరి. ఈమెగారి యుపన్యాసము అనర్గళ ప్రవాహమై ప్రవహించినది. అనేక విషయముల గురించి బోధించుచు, అప్పుడప్పుడు సందర్భానుసారముగ నుదాహరణము లిచ్చుచు, కరతాళధ్వనులు చెలరేగ తమ యుపన్యాసమును ముగించిరి. సత్యము, అహింస, అతిథి సత్కారము, పతిభక్తి మున్నగు విషయముల నీమెగారు బహు చాతురతతో బోధించిరి,

నిజాంరాష్ట్రాంధ్ర నారీలోకమున నింతటి [illegible] లేదని చెప్పవచ్చును. భగవంతుడీయమ కాయురారోగ్యైశ్వర్యముల నిచ్చుగాక!

నీటిగొట్టములు

నల్లగొండ కవతలి దూరమునకున్న ఉదయవాగు నను చెరువునుండి నీటిసరఫరాకై త్రవ్వబడుచున్న భావిపని అధికారులచే అపుదల చేయబడినదని తెలియుచున్నది. దీనికి కారణము దురూహ్యము. కాని ఒకవిషయము మాత్రము కలదు. ఇకముందు వాటరువర్క్సు, [నీటి వసతి] విద్యుద్దీపములు [ఎలక్ట్రిసిటి] టెలిఫోన్ [తంతి] మున్నగునవి లోకలుఫండు వారి యాధీనమున నుండగలవనియు, వీనికి ప్రస్తుతము పనిచేయుచున్న ఇంజనియర్లు, పన్నెండు వందలు, వేయి, ఎనిమిది వందల జీతములుగల మాదురకగుల ఇంగ్లీషువార్ల వంటి ఉండునని యనుకొనుచున్నారు ఇది శుభావహమైనను, అనుదినమును గంపెడాశతో నిరీక్షించవలసి యున్నది నల్లగొండయందు నీటిగొట్టములు కూడ అప్పుడే ప్రవేశపెట్టబడును గాబోలు!

కేశవరావుగారు

వీరు పురహాళ నగరములోని మహారాష్ట్ర పరిషత్సభలో [illegible] యున్నారు

మఖ్తల

(స్వకీయ విలేఖరి)

సెలవు

స్థానిక డాక్టరులగు శ్రీయుత గోవిందశెట్టి పిళ్లెగారొక నెల సెలవు గైకొని నందున వారిస్థానమున మహబూబు నగరమున స్టుపనీసులగు డాక్టరు దామోదరము నాయుడుగారు పనిచేయుచున్నారు.

అకాలమరణము

౨ సంవత్సరముల బాలికయొకతె అజాగ్రత్తవల్ల సిల్లుబేదురు బావిలోపడి మరణించెను.

రెడ్డి బోర్డింగు సహాయమునకు మంచితరుణము

ఈవైశాఖ జ్యేష్ఠ మాసములలో దేశమంతటను వివాహములు జరుగును. ఈ శుభకార్యములందు పెద్దలు రైతులుగాని, రాజులుగాని సంతోషముతో ననేక విధముల ఖర్చు చేయుచుందురు. కొన్ని అనవసరములై గర్వములైనవియు ఖర్చులు పెట్టుచుందురు. అట్టిచో నించుక రెడ్డి బాలుర విద్యాభివృద్ధి నిమిత్తమై పాటుపడు హైదరాబాదులోని బోర్డింగు విషయమై యించుక యభిమానముంచి వధూవరుల పక్షముల వారలు తమకు వీలైనంత చందాలు పోగుచేసి యిచ్చినచో వారి కంపిన కృతజ్ఞతతో నందుకొని తమ పేరులు ప్రకటించెదరు. ఈవిన్నపము వృథాపోదని నమ్ముచున్నాము. రెడ్లందరు అభిమానించి తమ తమ చందాలు పంపగలరని ప్రార్థన

రెడ్డిబోర్డింగు రెసిడెన్సి
హైదరాబాదు.
౧౬-౫-౨౭

ఇట్లు
సురవరము ప్రతాపరెడ్డి
సెక్రెటరి

నిజాం రాష్ట్ర హిందూ సంఘ సంస్కరణమహాసభ

పైసభ యొక్క ఆరవ సమావేశము హైదరాబాదు సుల్తాను బజారు ప్రేమథియేటరునందు ౧౩౩౬ ఫసలీ అమర్దాదు ౨౫, ౨౬ తేదీలకు సరియగు ౧౯౨౭ జూను నెలయందు జరుగును. శ్రీమతి సరళాదేవి చౌదరాణి బి. ఏ. గారు అధ్యక్షత వహింతురు. దేశ నాయకులును, విద్వాంసులును వక్తలును దయచేయుదురు. హిందూ సంఘాభివృద్ధికరములగు తీర్మానములు ప్రవేశ పెట్టబడును. హిందూసోదరు లెల్లరును తప్పక దయచేసి సభను జయప్రదము జేయుదురని నమ్ముచున్నాము.

ప్రతినిధిరుసుము ఒకరూపాయి ఆహ్వాన సంఘ సభ్యత్వ రుసుము పురుషులకు ఐదు రూపాయలు, స్త్రీలకు రెండు రూపాయలు చెల్లింప నవసరములేదు

సూచన ౧ ఉత్తర ప్రత్యుత్తరములు శ్రీనివాస శర్మ బి ఏ బ్యారిస్టరు కార్యదర్శిగారి పేర జరుపవలయును

౨ ఇతర స్థలములనుండి వచ్చు ప్రతినిధులకు బసభోజనాదుల ఏర్పాటు చేయబడును

వామనచంద్ర [illegible]
[illegible] కార్యదర్శి
ఆహ్వాన సంఘము

ఆంధ్రుల కర్తవ్యమేమి?

(యం. నారాయణరావు గారు వకీలు)

నైజాము రాష్ట్రమునందు ఆంధ్రులు దాదాపుగ ఆరువది లక్షల మందిగలరు. ఇందు అక్షరజ్ఞాన శూన్యులు, నిరుపేదలు, అమాయికులునగు జనులసంఖ్య యెక్కువ. ఈ పరిస్థితుల బురస్కరించి ప్రజానాయకులందు తెనుగు భాషపై నభిమానము పరస్పరైకమత్యము, కలుగజేసి అజ్ఞానావృతమగు ఆంధ్ర సోదర సంఘమునకు ప్రబోధము కలుగజేయుటకు నైజాము రాష్ట్రమునందు కేంద్రసంఘము విద్యాధికులచేత స్థాపింపబడినది. కేంద్రసంఘమువారు తొలుతనె తమనిర్ణీత కార్యక్రమమును ప్రచురించియున్నారు.

ఇప్పటికి కేంద్రసంఘ సమావేశములు నిజాము రాష్ట్రమునంగు మూడు జరిగినవి. ప్రతి సమావేశమునందును భాషాభివృద్ధి గ్రంథాల యోగ్యము, భాషాసేవలోనగు విషయముల గూర్చి చర్చలు జరిగినవి. ప్రభుత్వ సంబంధములు ఉన్నతోద్యోగులునగు రావు బహద్దరు యస్. వెంకటరెడ్డి గారివంటి గౌరవనీయులు కార్యనిర్వాహకవర్గమునందు ఉండి ఉద్యమమును సక్రమమార్గమున నడిపించుచుండిరి. [illegible] జరిగిన మూడు ఆంధ్రకేంద్రసంఘముల నివేదికలు ప్రచురింపబడెను. గౌరవ న్యాయాధికారులగు [illegible] వెంకటరామరెడ్డి గారివంటి విద్యాధికులు గ్రంథాలయ సభాధిపత్యము వహించి యుద్యమమును ప్రోత్సహించిరి. రాజకీయములకు కేంద్రసంఘమునకు సంబంధము లేదని సభాధ్యక్షులు సభలలో నుపన్యసించి తమయుపన్యాసముద్రితప్రతి పంచిపెట్టిరి. దొరతనము వారి పక్షమున వచ్చిన గూఢచారులు గూడ కేంద్రసంఘ సమావేశవిషయమున నెట్టివ్యతిరేకాభిప్రాయములు [illegible] కేంద్రసంఘ సమావేశము [illegible] భాషావిషయికములుగా జరుపబడుచున్నను ఆ [illegible] దృష్టి వశమున నీ యుద్యమము ప్రభుత్వమువారి దృష్టికి గురికాక తప్పినది కాదు. తెలంగాణ గ్రంథాలయములపై నొక భిన్నాభిప్రాయము ప్రభుత్వమునకు గలిగెను. కొన్ని గ్రంథాలయములు స్థానికాధికారులచే మూసి వేయింపబడెను. కొన్ని గ్రంథాలయములు పోలీసువారు సోదా చూచిరి. కొన్నింటికి వార్షికోత్సవములకు గాని భాషావిషయికోపన్యాసములకు గాని, నవకాశము లీయలేదు. నాయకుల సహాయముతో ఆంధ్రజనుల విజ్ఞానాభివృద్ధికై సాగింపబడు గ్రంథాలయోద్యమముపై నిట్టి భిన్నాభిప్రాయములగుటయే కాక నిజాం రాష్ట్రమునకు రత్నమనదగు మాడపాటి హనుమంతరావు పంతులువారి వంటివిద్యాధికునకు ఈ యుపన్యాసమున కవకాశమీయబడదయ్యెను. కేంద్రసంఘ సమావేశము మధిరలో జరిగినపిమ్మట కొలనుపాకలో జరుపుటకు [illegible] రఘునాథరావుగా [illegible] కారణముల వలననైననేమి, ప్రభుత్వ [illegible] అప్రయత్నము [illegible] కేంద్రసంఘ సమావేశము [illegible]

యుండిరి. ఆహ్వాన సంఘమువారు కార్యక్రమము నిర్ణయించి ఆహ్వానములను బంపి సభకు వలయు ప్రయత్నములన్నియు జరిపిరి. ఇక పెండ్లికి గావలసినన్ని ఆహార వస్తువుల జేర్పించిరి. దూరస్థులందరు ప్రయాణమై [illegible] ప్రభుత్వమువారు సూర్యాపేట సభ నాపివేయుటవలన సభ్యులు పొందిన నిరుత్సాహమునకు మేరలేదు. ప్రభుత్వమువారికి విజ్ఞాపనము లంపుకొన్నను అభియోగము పెట్టుకొన్నను ఇంత వరకనుకూల పరిస్థితులేర్పడి కేంద్రసంఘ సమావేశ మగుటకు వలయు వీలు ఇంతవరకు కలుగక పోవుట సంతాపకరము.

భాషా విషయికములగు సమావేశములకు నోచుకొనక, గ్రంథాలయముల నిర్వహించుట కనుకూల పరిస్థితులేక [illegible] ఆంధ్ర సోదరులు చేయవలసిన కర్తవ్యమేది? ఈ దృష్టితో నున్న [illegible] ప్రభుత్వము వారు ప్రసాదింప జాలరు. ఆంధ్రనాయకులు తమకు సమావేశము జరుపుకొనుట కనుకూలము దయచేయుటకు ప్రభుత్వము వారిని కోరవలసియున్నది. ఈ సామాన్యము ప్రభుత్వమునకు భాషావిషయికముగా సభలు సాగించుకొనుటకు [illegible] ప్రసాదించుటకు మహాజనులు పెట్టుకొనవలసియున్నది. [illegible] పత్రికలలో ఆంధ్రోద్యమము [illegible] ప్రభుత్వమువారికి [illegible] ఉద్యమమును కనిపెట్టక పోరు. [illegible] ప్రభువులు [illegible] స్వాతంత్ర్యము [illegible] తమ రాష్ట్రమున విద్యాభివృద్ధికి [illegible] గ్రంథాలయములకు విరాళము [illegible] ఆ ప్రజల యభివృద్ధికి ఆంధ్రభాషను విశ్వవిద్యాలయమున స్థానము నొసంగిన ధర్మప్రభువులగు నిజాము ప్రభువులవారికి ఆరువది లక్షల ఆంధ్రుల పక్షమున విజ్ఞాపనములు మహాజనులు ప్రతినిధులు [illegible] కేంద్రసంఘ సమావేశమున కనుకూల పరిస్థితు లేర్పడక పోవు నిజమైన ఆంధ్రుల కర్తవ్యమే [illegible] ప్రభుత్వము వలన బడయుటయే యని నా మతము.

యునానీ శరీరారోగ్యసంజీవి.

డా॥ యం. అజీజుద్దీన్ సాహెబ్ వారిచే కనిపెట్టబడినది.

సర్వకాలముల యందును [illegible] లేకుండా ఉపయోగించదగిన లేహ్యము.

ఇది రక్తమును శుద్ధిపరచును. క్రొత్తరక్తమును పుట్టించి మనోల్లాసము కలిగించును. [illegible] ఆకలి పుట్టించి కాయసిద్ధి చేయును. అజీర్ణ పైత్య రోగములను, సర్వ మేహములను, సెగ, [illegible] రసపట్లు, వీర్యనష్టమువలన కలుగు సర్వవ్యాధులను క్షయ, శ్వాస, శ్లేష్మ, రోగములను పది దినములలో సమూలముగా [illegible] స్త్రీల శ్వేత రక్తస్రావము ప్రదరరోగములకున్ను [illegible] మెదడు [illegible] సర్వ వ్యాధులను [illegible] జ్ఞాపకశక్తి [illegible] బాగుచేయును. యీ లేహ్యము [illegible] తయారు చేయబడినది. [illegible] ధనికులకు [illegible] ఇచ్చుచున్నాము. ఈ లేహ్యము సేవించిన [illegible] 24 తులములు [illegible] నమ్మవలయును.

24 తులముల లేహ్యము వెల [illegible] 8—0

[illegible]

[illegible] అన్ని వ్యాధులకు [illegible] గలవు. [illegible] తెలిపినయెడల [illegible] 2—8—0 [illegible] తయారుచేసి [illegible] ప్రత్యేకం [illegible] యం. సులేమాన్ షేక్,

ప్రొప్రైటరు.

యునాని ఆయుర్వేద వైద్యశాల.

పిఠాపురము, గోదావరిజిల్లా [illegible]

పశుబలులు నిలిపివేయుట

౧౯౨౭ సం॥ మే నెల ౧౨వ తేదిన కొడమూర గ్రామమున ప్రతి సం॥ లకు జరుపు దేవ్యా జాతరలో 30, పోతుల ప్రాణబలిని నిలుపుటకు, కల్యాణి లింగాయతుల మత గురువులగు శ్రీ శ్రీ శ్రీ శాంతవీర స్వాములవారు అనేక నీతుల అహింసాధర్మము అప్పటి గ్రామస్థుల కుపదేశములు గావించి పశుబలులు నిలుపునట్లు బోధించిరి గాని [illegible] యని లేక పోయెను. తదనంతరము స్వాములవారు ఈ ఘోర కృత్యమును మాన్పుటకు శ్రీమాన్ శివలప్ప [illegible] గారి వలన హాయగా [illegible] సాహెబు గారికి విన్నవించి, S. P. C. A. అంటు హింసానివారక శాసనము ననుసరించి, బలులు నిలుపునట్లు హుకుముజారి గావించిరి. తదనంతరము [illegible] కొటబరూషణులగు లింగాయతుల సాంప్రదాయమునకు చెందిన శ్రీ [illegible] లప్ప [illegible] గులు హైద్రాబాదునకు వెంచి, గవర్నర్ భాగ్యరెడ్డి వర్మగారిని ప్రచారమునకై సాహ్వానించి కొడమూర సమీప గ్రామములను, కొల్హారులో అహింసా [illegible] జాల [illegible] గావించి, అహింసా [illegible] ప్రచారము, గోమాంసము [illegible] వలయునని యుచ్చిన పశువులను [illegible] యనియు దేవ దేవతల పేర పశుబలులు మానవలెననియు, మూడు తీర్మానము లంగీకరించి [illegible] స్వాములవారికి భాగ్యరెడ్డిగారు అహింసావ్రతము దీక్ష [illegible] గావించుటయు ప్రకారములు, ప్రస్తుతమువారి [illegible] ఆచారములు రెండు గంటలకాలము ప్రచారము నిచేవించి వారియొక్క కోరిక, సహాయము చేయ ప్రార్థించిరి. అందుకు శ్రీవారు సమ్మతించి, అహింసా ప్రల గ్రామాలలో తిరిగి బోధించు అహింసా ప్రచారకులు [illegible] కావలయుననిరి. వారిట్టి కోరక [illegible] స్థాపించుటకు కూడ నొప్పకొనిరి.

పశుబలులకు ముఖ్యకారణము బయలుపడిరి.

కొడమూరు గ్రామమున, బేరి పెరట నరికి [illegible] ఎను పులు ముప్పది. వాని తోళ్లు బాగుచేసి పశేలు పటు [illegible] యులకు నొప్పచెప్ప వలయును దేవపూజలోగను [illegible] సుమారు వివాహాకాండల రూప్యములు (వాకుంపోక విలాల) ఖర్చులు అను పేపమున వాలు [illegible] పోను సిగరెనారు [illegible] రూప్యములు మాత్రము పూజలు, మరియు కొన్ని పంక్తి కొరకు వినియోగింపబడును. అహింసావృతులకు వెంటనే, పశువుల మాంసము కొన్నఁ గంటి, తప్పకు లేమి [illegible] అధికారుల చేతిలోని కీలు [illegible] మి [illegible] ఉడనలె గడుపుకొనుచుండు, అహింసావృతులకు ఈప్రావలన కలుగు [illegible] ఒక్కపూట భుక్త్యమే [illegible] భుక్త్యమునకు, మాయిరా స్వాములవారు [illegible] రూప్యములు ఖరీదుగల జొన్నలు ప్రతిపూజా సమయమున నర్పించుకొనుటకు ఒప్పుకొనియున్నారు. ఆ [illegible] పైవారికి లాభము లేకయుండ నగును. అమాయకులగు అహింసావృతులను నుండియు కొంత, శాంతభక్తి ప్రకారముగ పూజాజాతర చేయించవలయునని మరొకపట్టుతో ప్రయత్నించుచున్నట్లు తెలియుచున్నది. సత్యము జయించును గాక హే దేవా? పతితులై పాపమునకు లవాటుపడిన ఆగ్రజుల మన కనికరమున్న వీరల రక్షించుము. పవిత్ర హిందూమతము నుద్ధరించుము. (శాంతిదూత)

జ్యోతిషము.

జాతకఫలములు.

అనుభవమునందు మీకే తెలియగలదు.

యోగ్యతా పత్రము.

పండిత, జ్యోషి. ఐ. వి. ఆర్ శర్మగారికి

ఆర్యా, మీరు నాకు చెప్పిన సాంఖ్య శాస్త్ర ప్రకారము నా వివాహము మీరు చెప్పిన తేదియందే ప్రత్యక్షముగ సంఘటించినది. నా జన్మ జాతకముగాని తిథివార నక్షత్రములుగాని యెట్టివో యెరుంగని నాయట్టివానికి జెప్పిన వివాహముహూర్త్య, యనుభవ పాండిత్యపై గుహ్యము నేనెంతయు యభివందించుచున్నాడను. జ్యోతిష శాస్త్రము నందభిమానము లేని నాసోదరులు తమయవివేకము నిక మీదనైన, నాయట్టి యనుభవజ్ఞుల యొద్దనుండి యైన దిద్దుకొనగలరని నమ్ముచున్నాడను శ్రీయుత శర్మగారి చిరకాలానుభవ ఫలరసము నాస్వాదించిన్తి [illegible] జ్ఞానేచ్ఛ వరులందరు నా సోదరులనే హెచ్చరించుచున్నాడను

20—5—27
సికింద్రాబాదు

ఇట్లు
యస్. యస్. మూర్తి,
టీచర్ మహబూబ్ కాలేజి. సికింద్రాబాద్

రుసుముల వివరములు.

(1)	ఒక సంవత్సరమునకు విధశా ఫలములను జీవితకాలములోనప్పు ముఖ్యాంశములను ఆయుః పరిమితియు, వ్యాపారాదుల వృద్ధిక్షయములు లాభ నష్టములు వ్రాయుటకు. రు.	5	0	0
(2)	జాతకము లేని వారికి సాంఖ్య శాస్త్ర ప్రకారము ఒక సంవత్సరమునకు జాతకము వ్రాయుటకు.	5	0	0
(3)	రాజసంవత్సరములకు విధశాఫలములు వ్రాయుటకు	6	0	0
(4)	5 సం॥ విధశా ఫలములు వ్రాయుటకు 1 ఏటమాలో సహా	15	0	0
(5)	ఒక మహాదశకు అంతరదశా ఫలములుగా వ్రాయుటకు	20	0	0
(6)	ఒక మహాదశకు విధశా ఫలములు విపులముగా వ్రాయుటకు	35	0	0
(7)	ప్రారబ్ధ జాతకమునకు సమయములు అవస్థలు మొదలగునవికట్టి అంతరదశాఫలము వ్రాయుటకు	50	0	0
(8)	సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటలు సోడసు వర్గులు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి విధశా ఫలములు వ్రాయుటకు	225	0	0
(9)	సంపూర్ణ జాతకమునకు గ్రహస్ఫుటములు సోడసు వర్గులు సమయములు అవస్థలు మొదలగునవి కట్టి మాస ఫలములు వ్రాయుటకు	500	0	0

సంవత్సరము మాసము దినము జన్మ ఘడియలు పుట్టిన స్థలము తెలియజేయవలెను.

పై ఉదహరించిన పైకం కంటివి రూపాయలు

షరా:—ఉదయం 8—30 గం మొదలు 11—30 వరకును మధ్యాహ్నము 2½ మొదలు 6 గంటల వరకు వచ్చి ఆర్డర్లు వగైరాలు యివ్వవచ్చును. ఆర్డర్లు ఇచ్చేవారు ఆర్డరుతో సహాసగము పైకం జమ ఇవ్వవలెను లేక పోస్టు మనియార్డరు ద్వారా పంపవచ్చును.

వలయువారు ఈ దిగువ చిరునామాకు వ్రాయుడు

పండిత జ్యోషి. ఐ. వి. ఆర్. శర్మ.
దైవజ్ఞులు
3272 స్ప్రబికు వీధి, సికింద్రాబాదు.

డీసేన్‌గారి గృహౌషధశాల.

డీసిలో విర్యుద్ధి కి గల రెండు ఔషధములు గలవు, నిశ్చయుడి బట్టి రాబడు 101 రోగములకు మిక్కిలి ఉపయోగకరమైనది. ప్రతి ఔషధము 100 మొదలు 400 మోతాదులు వరకు పనియోగించవచ్చును.

ఇవ్వుడి సర్వ జ్వరములను, ఉదర జాడ్యములను, హృదయ జాడ్యములను, కాసశ్వాసలను, తది తర రోగములను కుదుర్చును. త్వరపడుడు కాలమును ధనవ్యయము ప్రయాసలను, తగ్గించి కష్టమును తొలగించుకొను. ఒకటి ఇంటను, ఒకటి వెంటను, నేడే కొని ఉంచుడు.

పి. పి. రాజ్ అండు కో.
నెం, 318 స్టేషన్ రోడు,
నాంపల్లి హైద్రాబాదు.

ఒకసారి పరీక్షించి చూడుడు

మావద్ద అన్ని విధముల స్టేషనరీ సామానులు దొరకును. ఫోటోఫ్రేములు క్యాపులు పూర్వగ క్రొత్త విధముగనట్లు చేయబడును అన్ని విధముల జరీ నక్షి పనులు రంగు కలపైనవంగు పనులు చేయబడును. పట్టుదారముతో ముత్యములతో మరవివిధ చిత్రములును, ఇతర చిత్రములు ను, పటముల పెట్టబడును. ఆయారు తీతులు బడినవిమా దకొరుకును. వివరముల కొరకు దిగువ విలాసమునకు వ్రాయుడు—

భిడే బ్రదర్సు
గౌలిగూడ చమన్,
హైద్రాబాదు (దక్కన్.)

రెడ్డికుల నిర్ణయచంద్రిక.

ఆంధ్రభాషా పోషకులును గోలకొండసంస్థానాధీశ్వరులునగు శ్రీ రాజా రాజేశ్వరరావు బహద్దరు గారు బహుధనము వ్యయముచేసి శ్రీమాన్ శేషాద్రి రమణ కవులు శతావధానులు శ్రీమాన్ పెద్దమందడి వేంకటకృష్ణ కవి, మరికొందఱి విద్వదగ్రగణ్యులతో నిధాధారములతో రెడ్డివీరులు క్షత్రియవంశ సంజాతులని నిర్ణయించి వ్రాయించిన గ్రంథము ముద్రింపబడి యున్నది వలయువారికి క్రింది అడ్రెసుకు వ్రాసిన సరసమైనవెలకు వీ. పీ. ద్వారా పంపబడును

గోలకొండ ప్రెస్
త్రూపు బజారు,
హైదరాబాదు దక్కన్.

మిండిలు

తరగతి తెనుగు సనాతన ధర్మము. నిజాము రాష్ట్రమందలి అన్ని పాఠశాలలోను చదువబడుచున్న అత్యుత్తమ వేదాంత గ్రంథము. వెల. 1-0-0

హారిలాలు (చిత్రకథలు) ,, 1-0-0

ములుగు వెంకటరమణయ్య,
ఖమ్మంమెటు (నిజాం.)

ఉత్తమ గ్రంథములు.

ఇదివరకు పండితులకు మాత్రమే దొరుకుచుండెడివి.

ప్రాచీన కవుల కృతులు.

సూతసంహిత—పట్టమెట్ట సోమనాథకవి (౫౫౦ పుటల పెద్ద గ్రంథము)	వెల ౨—౦—౦
బ్రహ్మోత్తర ఖండము	,, ౧—౮—౦
షట్చక్రవర్తి చరిత్రము ప్రౌఢకవి మల్లారెడ్డి విరచితము	వెల ౧—౦—౦
పద్మ పురాణము	,, ౧—౦—౦

వెలలన్నియు కల్దారులే.

వలయువారి క్రింది విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును. మేనేజర్

గోలకొండ పత్రికా కార్యాలయము
త్రూపుబజారు హైదరాబాదు దక్కన్.

విత్తనములు

వర్షకాలపు మొలకలు

అన్ని కూరగాయల పుష్పవిత్తనము లమ్మబడును మొలకలగాన్పు అక్షరములు నేసుకొనుటకు తోటలు వేయువిధము తెలిపెదము. అన్ని విధముల సంగతులు గూర్చి సలహానిత్తుము జాబులు వెంటనే వ్రాయబడును.

ఎ. ఆర్. శేషగిరిరావు ఎఫ్. ఆర్. ఎచ్. ఎస్. (లండన్)
తో వ్యవసాయ నిపుణుడు
హానరరీ హార్టికల్చరల్ అసిస్టెంట్,
ముకర్జీ ఆఫీసు సమీపము,
౧౨౦ తీముల్గిరి, సికింద్రాబాదు

REG. No. N. 45. REG. No. M. 2185

గోలకొండ పత్రిక.
ట్రూపుబజారు హైదరాబాదు, దక్కన్.
సంవత్సరము చందా రు. ౭-౦-౦
అర్ధసంవత్సరము ,, ,, ౩-౧౨-౦
విడి పత్రిక ౦-౧-౮

STAMP.

Prited and Published by S. Prathapa Reddy at the Golkonda Press, Troop Bazaar, Hyderabad Dn